# రామగుండం అభివృద్ధికి కృషి చేయండి

**కార్పొరేటర్లకు సీఎం సూచన**

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో గెలుపొందిన 50 మంది కార్పొరేటర్లు, రామగుండం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్పొరేటర్లను అభినందిస్తూ, ప్రజల విశ్వాసంతో సాధించిన ఈ విజయం కాంగ్రెస్ పార్టీ పాలనపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజల ఆశలు నెరవేర్చే విధంగా పారదర్శకంగా పనిచేయాలని సూచించారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పరిశుభ్రత, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, విద్యుత్ వంటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వేగంగా పరిష్కారాలు చూపాలని కార్పొరేటర్లకు సీఎం ఆదేశించారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకుని వెంటనే చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడం తమ బాధ్యత అని అన్నారు. సీఎం మార్గదర్శకత్వంలో రామగుండం నగరాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అందరం సమిష్టిగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ భేటీలో పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సమావేశం రామగుండం నగర అభివృద్ధికి కొత్త దిశగా నిలుస్తుందని నాయకులు అభిప్రాయపడ్డారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ...

**ఉత్సవాలలో ఉద్దేశించి మాట్లాడిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఆమనగల్ మరియు వెల్దండ పట్టణ కేంద్రాలలో గిరిజన సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించిన సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి ఉత్సవాలలో పాల్గొని, సేవలాల్ మహారాజ్ యొక్క విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ గిరిజనుల ఆరాధ్య దైవమని, సమానత్వం, సేవాభావం, ధర్మం వంటి గొప్ప విలువలను సమాజానికి అందించిన మహనీయుడని, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చూపిన మార్గం నేటికీ ప్రేరణనిస్తోందని పేర్కొన్నారు, నేటియువత సేవాలాల్ మహారాజ్ బోధనలను ఆచరణలో పెట్టి సమాజ సేవలో ముందుండాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులతో పాటు, ఆయా మండలాల గిరిజన సంఘాల నాయకులు, సేవలాల్ మహారాజ్ జయంతి నిర్వహణ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్ర స్వామి ఆశీస్సులు మండల ప్రజల పై ఉండాలి

**స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో నిర్వహించిన వీరబ్రహ్మేంద్ర స్వామి గోవింద మాంబ లా కళ్యాణోత్సవంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, స్వామి వారి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని స్వామి వారిని కోరడం జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణం

**స్వామి వారి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి**

**పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి )** తలకొండపల్లి మండలం మల్లప్పగుట్ట శ్రీ భ్రమరాంభ మల్లిఖార్జున స్వామి వార్ల దివ్య కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు తీసుకోవడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ, స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి గౌరవ అధ్యక్షులు ఏమిరెడ్డి పాండురంగ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి, డి సి సి నాయకులు గూడూరి శ్రీనివాస్ రెడ్డిల తో పాటు ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్దే తమ ధ్యేయం గాదిరాల గ్రామ సర్పంచ్ మాణిక్యమ్మ

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:** గాధిరాల గ్రామాభివృద్దే తమ ధ్యేయమని గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయనున్నట్లు గ్రామ సర్పంచ్ మాణిక్యమ్మ, మాజీ సర్పంచ్ పెరికిటి వెంకటరామిరెడ్డి అన్నారు. ఆదివారం గ్రామంలోని బీసీ కొత్త కాలనీలో అండర్ డ్రైనేజ్ సమస్య ఉండటంతో గుర్తించి కాలనీలో రెండు రోడ్డులలో అండర్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో విడతలవారీగా ప్రతి గల్లీకి రోడ్డు అండర్ డ్రైనేజ్ తో పాటు గ్రామ అభివృద్ధికి మునుముందు అత్యధిక నిధులను ఖర్చు చేసి అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు కార్యక్రమంలో ఉప సర్పంచ్ హనుమంత్ గౌడ్, వార్డు మెంబర్ మంగమ్మ, మాజీ సొసైటీ డైరెక్టర్ సందోల్లచిన్న హనుమయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్కయ్య, రుక్కయ్య, బుగ్గయ్య,



హనుమయ్య హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు మార్గ దర్శకుడు ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి

**వెల్దండ మండల కేంద్రంలో ఘనంగా జయంతి ఉత్సవాలు**

**ఉత్సవాలలో పాల్గొని ఉద్దేశించి మాట్లాడిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఆమనగల్ మరియు వెల్దండ పట్టణ కేంద్రాలలో గిరిజన సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించిన సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి ఉత్సవాలలో పాల్గొని, సేవలాల్ మహారాజ్ యొక్క విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ గిరిజనుల ఆరాధ్య దైవమని, సమానత్వం, సేవాభావం, ధర్మం వంటి గొప్ప విలువలను సమాజానికి అందించిన మహనీయుడని, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చూపిన మార్గం నేటికీ ప్రేరణనిస్తోందని పేర్కొన్నారు, నేటియువత సేవాలాల్ మహారాజ్ బోధనలను ఆచరణలో పెట్టి సమాజ సేవలో



ముందుండాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులతో పాటు, ఆయా మండలాల గిరిజన సంఘాల నాయకులు, సేవలాల్ మహారాజ్ జయంతి నిర్వహణ సభ్యులతో పాటు గిరిజన సోదర, సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వెల్దండలో శ్రీ శ్రీ శ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలు

**పాల్గొన్న స్థానిక సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్యగౌడ్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండల కేంద్రంలో సేవలాల్ 287 వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజనలు, కీర్తనలు, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆధ్యాత్మిక భావంలో ముంచెత్తాయి. ఈ వేడుకల్లో పాల్గొన్న స్థానిక సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్యగౌడ్ ప బోగ్ బండర్ కార్యక్రమంలో పాల్గొని, సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. సేవ సత్యం, సమానత్వం అనే విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. స్థానిక



ప్రజాప్రతినిధులు, సంఘ నాయకులు యువకులుమహిళలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తిశ్రద్ధల నడుమ జరిగిన ఈ జయంతి ఉత్సవాలు వెల్దండ మండలంలో విశేషంగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో, గిరిజన సంఘాల నాయకులు తది తరులు పాల్గొన్నారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** చారకొండ మండలంలోని చంద్రాయన్ పల్లి గ్రామానికి చెందిన వరికుప్పల వెంకటమ్మ గత కొన్ని రోజుల క్రితం మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూవారి కుటుంబానికి మూడు వేల రూపాయలు, బీ ఆర్ఎస్ గ్రామ కమిటీ ఏడు వేల రూపాయలు, క్వింటల్ బియ్యం బీఆర్ఎస్ నాయకులు అప్పల శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, గ్రామ కమిటీ అధ్యక్షులు కోళ్ల శ్రీను, ఉపాధ్యక్షులు గడ్డమిదీ రామస్వామి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మహాశివరాత్రి పూజల్లో మనాలి రాజ్ ఠాకూర్



**అగ్నిధార న్యూస్ ,(రామగుండం) :** మహాశివరాత్రి సందర్భంగా పట్టణంలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఆమె స్వామివారికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామగుండం నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజల్లో భాగస్వాములయ్యారు.

## కష్టపడ్డవారికే పదవులు..

**బాధ్యులపై వేటు తప్పదా?**

**రామగుండం 'ఐరన్ మ్యాన్' బాటలో కాంగ్రెస్ పయనం –**

**విశ్లేషకులు డాక్టర్ దేవీ లక్ష్మీ నరసయ్య.**

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం) :**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర ద్వారా కాంగ్రెస్‌ను ఎలాగైతే అధికారంలోకి తెచ్చారో, నేడు రేవంత్ రెడ్డి సైతం అదే బాటలో నడిచి సమిష్టి కృషితో రాజ్యాధికారాన్ని సాధించారని రాజకీయ సామాజిక విశ్లేషకులు డాక్టర్ దేవీ లక్ష్మీ నరసయ్య పేర్కొన్నారు. అయితే, అధికారం వచ్చినంత మాత్రాన సరిపోదని, పార్టీ ఓడిపోయిన నియోజకవర్గాల్లో మంత్రులను బాధ్యులను చేస్తూ కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన అభిప్రాయపడ్డారు. బాహుబలుల ను వదిలి.. భల్లాలదేవుల వెంట వెళ్తే గుణపాఠమే! నిజమైన కార్యకర్తలను, క్షేత్రస్థాయిలో కష్టపడే 'బాహుబలి' లాంటి నాయకులను పక్కన పెట్టి, కేవలం ఆడంబరాలకు పోయే 'భల్లాలదేవుల'ను నమ్ముకున్న కొందరు మంత్రులకు రాబోయే రోజుల్లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. రామగుండం నియోజకవర్గంలో 'ఐరన్ మ్యాన్'గా పేరుగాంచిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మఖాన్ సింగ్, సామాన్య కార్యకర్తలను, యువతను కలుపుకొని వెళ్తూ పార్టీని గెలిపించిన తీరు అందరికీ ఆదర్శమన్నారు. ఈ సందర్భంగా జిల్లా నాయకత్వానికి మరియు కార్యకర్తలకు ఆయన మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీ శ్రీ శ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలు

**పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండల కేంద్రంలో సేవలాల్ 287 వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండలం మొత్తం పండుగ వాతావరణంలో మునిగిపోయింది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజనలు, కీర్తనలు, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆధ్యాత్మిక భావంలో ముంచెత్తాయి. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ఆయన బోగ్ బండర్ కార్యక్రమంలో పాల్గొని, సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. సేవ సత్యం, సమానత్వం అనే విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. స్థానిక ప్రజాప్రతినిధులు, సంఘ నాయకులు, యువకులుమహిళలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తిశ్రద్ధల నడుమ జరిగిన ఈ జయంతి ఉత్సవాలు వెల్దండా మండలంలో విశేషంగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో, గిరిజన సంఘాల నాయకులు తది తరులు పాల్గొన్నారు.

## అయ్యాసాగర్ త్రిపురాంతకేశ్వర క్షేత్రంలో శివాలయంలో స్వామి వారికి అభిషేకం

**తీర్థ ప్రసాదాలు తీసుకున్న ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఆమనగల్ మండలం రాంనుంతల గ్రామ పంచాయతీశ్రీ త్రిపురాంతకేశ్వర అయ్యసాగర క్షేత్రాన్ని సందర్శించి. శ్రీ వీరభద్ర స్వామి వారి దర్శనం చేసుకొని, శివాలయంలో స్వామి వారికి రుద్రాభిషేకం నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ. ప్రజలందరూ ఆ పరమశివుని ఆశీస్సులతో పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఆనందంగా, ఉండాలని కోరు కుంటున్నాని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. ఆలయ వికాస సంఘ అధ్యక్షులు బి. నర్సిరెడ్డి, కార్యదర్శి పంచాక్షరి, ఆలయ సూపర్వైజర్ వైద్యనాథ్ లతో పాటు, మాజి సర్పంచ్ రచ్చ శ్రీరాములు, స్థానికులు తౌర్య నాయక్, రామకృష్ణ, రవి, పంతు, రాజు తదితరులు పాల్గొన్నారు.

